క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



కోటగిరి(రుద్రూర్): వరి కోతలు ప్రారంభమైనందున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోటగిరి, వర్ని, రుద్రూర్, చందూర్ తదితర మండలాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయని అన్నారు. కలెక్టర్, సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గుర్తించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. నాయకులు దుబాస్ రాములు, విఠల్ గౌడ్, నల్ల గంగాధర్, రాములు, సంజు, జావిద్, ఫయిమ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



బోధన్: ఎన్డీఎస్ఎల్ మూసివేత నాటి నుంచి రావాల్సిన బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు పట్టణంలోని ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 68వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రైవేట్ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వమైనా స్పందించాలని వారు పేర్కొన్నారు. కార్మికులు రాజయ్య, అన్వర్ మియాల తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



బోధన్: ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని పార్టీ మండల నాయకులు ప్రజలను కోరారు. సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో బుధవారం వారు పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రచారం నిర్వహించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే ఆరు స్కీంలను గ్యారంటీగా అమలు చేస్తామని తెలిపారు. నాయకులు మందర్న రవి, అల్లె రమేష్, చిద్రపు అశోక్, సర్పంచ్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం



మోర్తాడ్: తమ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం కల్పించనున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని శెట్‌పల్లి నుంచి రెంజర్ల వెళ్లే బస్సులో బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రయాణించి, ప్రచారం నిర్వహించారు. పార్టీ మెనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించారు. నాయకులు గురిజాల నర్సయ్య, బక్కూరి ఆనంద్, లక్మ రంజిత్, బద్దం దేవేందర్, నవీన్‌కుమార్, గంగనర్సయ్య, సాయన్న, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బీజేపీనే పోటీ



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బీజేపీ మాత్రమే పోటీ అని, బీఆర్ఎస్ బీజేపీపై విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ వారు బీఆర్ఎస్ నాయకులను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకోవాలని చూస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ మూడోసారి గెలవడం ఖాయమన్నారు. పార్టీని వీడి మరొక పార్టీలో చేరే వారు పదవులకు రాజీనామ చేయాలని సూచించారు. కౌన్సిలర్ దూప్‌సింగ్, అబ్దుల్లా, పాల్, అశ్వక్, నాయకులు నాయకులు గంగారాం, సత్యం, తోకల గంగారెడ్డి, రవి శంకర్‌గౌడ్, జేఏసీ శంకర్, సంతోష్, మహ్మద్ బోదు శంకర్, సాగర్, శ్రీనివాస్ ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్

- ఆర్వో, ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్
- ఎన్నికల విధులపై సిబ్బందికి శిక్షణ

ఆర్మూర్‌టౌన్: ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించొద్దని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్ సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఆర్మూర్ నియోజకవర్గస్థాయి బీఎల్‌వో, సూపర్‌వైజర్, సెక్టర్ అధికారులకు ఎన్నికల విధులపై ఆయన శిక్షణ ఇచ్చారు. 80ఏళ్ల పైబడిన వృద్ధులకు, 40శాతం పైనా గల దివ్యాంగులకు ఎన్నికల కమీషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలల్లో భాగంగా వీధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు బీఎల్‌వో, సూపర్‌వైజర్‌లు, సెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమాలకు అనుమతి తప్పనిసరి..

ఆర్మూర్‌టౌన్: వివిధ పార్టీల నాయకులు తమ పార్టీకి సంబంధించిన కార్యాక్రమల నిర్వహణకు ఎన్నికల నిబంధనలకు లోబడి 48గంటల ముందు అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వినోద్‌కుమార్ సూచించారు. ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, పాటించవలసిన విధివిధానాలపై, సువిధ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు ఎన్నికల నింబంధనలు ఉల్లఘించకుడదన్నారు. తహసీల్దార్ శ్రీకాంత్, నయాబ్ విజయ్‌కాంత్‌రావు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు



మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

బురదజల్లే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

వేల్పూర్: ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకు వచ్చే కొంతమంది తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజలు, రైతులు, కుల సంఘాల కమిటీ సభ్యులు బుధవారం వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి తనకు మద్దతు తెలిపేందుకు స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలకు, రైతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపే ప్రేమను ఎవరూ దూరం చేయలేరని స్పష్టం చేశారు. తెలంగాణాకు కేసీఆర్ శ్రీరామరక్ష అయితే, బాల్కొండ ప్రజల ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్ష అని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి మద్దతు తెలుపుతున్న ప్రజలు

బీజేపీలో పలువురి చేరిక



భీమ్‌గల్/కమ్మర్‌పల్లి: భీమ్‌గల్ మండలం దేవన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం బీజేపీలో చేరారు. కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డి సమక్షంలో వారు బీజేపీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రమేష్, సంజీవ్‌రావు, నారాయణ, భూమారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవీపేట: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. జెడ్పీటీసీ నీరడి సవితతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజరవడంతో సమస్యల ప్రస్తావన నామమాత్రంగా జరిగింది. దీనికి తోడు వివిధ శాఖల అధికారులు కూడా హాజరవలేదు. దీంతో వచ్చిన వారు కొన్ని శాఖలపై తూతూ మంత్రంగా సమీక్ష నిర్వహించారు. పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ హరీష్, ఎంపీడీవో సాజిద్ అలీ, సర్పంచ్ ధ్యాగసరిన్, ఎంపీటీసీలు ఆర్మూర్ శ్యామల, మైసరాధ, జనార్దన్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నలందలో ఫ్రూట్స్, వెజిటెబుల్స్ డే



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద ప్రీ ప్రైమరి పాఠశాలలో బుధవారం ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ డే నిర్వహించారు. విద్యార్థులకు కూరగాయలు, పండ్ల రకాలను తెలియజేస్తూ వాటి వల్ల లభించే పోషకాల గురించి అవగాహన కల్పించడానికి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం నలంద ప్రసాద్, సాగర్ తెలిపారు. విద్యార్థులు రకరకాల కూరగాయలు, పండ్ల ఆకృతులను ధరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దుర్గారెడ్డి బుధవారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన అండర్-13 జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు జ్ఞానేశ్వర్, వశీకరణ్, సుశాంత్, విగ్నేష్, కార్తికేయ, లవన్ కుమార్, సృజన్, అనిరుద్, సాత్విక్, విగ్నేష్, అక్షిత్ అద్భుత ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. హైదరబాద్‌లో ఈ నెల 13 నుంచి 14 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. బుధవారం విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

పాఠశాలకు బీరువా అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి ప్రాథమిక పాఠశాలకు రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గీత భవన్ హోటల్ యజమాని మహాలింగం శెట్టి బీరువాను అందజేశారు. ఆయనను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, రోటరి సభ్యులు సన్మానించారు.

నూతన బైక్ ఆవిష్కరణ

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ సాయి కిరణ్ బజాజ్ షోరూంలో బుధవారం నూతన బజాజ్ పల్సర్ ఎన్ 150 వాహనాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు. షోరూం యజమాని వికాస్, నాయకులు చెన్న రవి, మల్యాల నర్సారెడ్డి, మందుల బాలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మాక్లూర్: మండలంలోని దుర్గానగర్ మీది తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బబ్లూ తల్లి పీరుబాయి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని బుధవారం పార్టీ నాయకుడు పొద్దుటూరి వినయ్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు వెంకటేశ్వర్‌రావు, జైల్‌సింగ్, సుమన్, రాందాస్ ఉన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం



రుద్రూర్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాల్య వివాహాలపై వారు అవగాహన కల్పించారు. నిత్యం పోషకాహారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అధికారులు సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండో వార్డులో పలు బాధిత కుటుంబాలకు బుధవారం కౌన్సిలర్ ఖాందేష్ సంగీత సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఖాందేష్ సత్యం, జాగృతి, మక్కల సాయినాథ్, నరేష్, ప్రశాంత్, బీఆర్ఎస్ శ్రేణులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా కార్యదర్శిగా నవీన్

మాక్లూర్: ఓబీసీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని అడవి మామిడిపల్లికి చెందిన నక్కల నవీన్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ భవనంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజానరేందర్‌గౌడ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నాయకులు పొద్దుటూరి వినయ్‌రెడ్డి, ఎనుగంటి గంగాధర్‌గౌడ్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

నవీపేట: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారాన్ని చేపడుతుందని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు బుధవారం మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్, బీజేపీలు నిరుపేదల సంక్షేమాన్ని విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం, సీఎంలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ సామాన్య ప్రజల్ని తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు మొండి చేయి చూపాయని, ఫలితంగా విద్యావంతులు ఆటోలు నడుపుకుంటూ.. తక్కువ వేతనంతో దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలలో అవినీతికి పాల్పడిన అధికారులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నాయకులు తాహెర్, సుధాకర్‌రావ్, రాజేంద్రకుమార్‌గౌడ్, సాయరెడ్డి, భగవాన్, చల్లా రవీందర్, గోపాల్, సంజీవ్‌రెడ్డి, సుజాత, వడ్డెరవి, బాబు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు..

ఎడపల్లి(బోధన్): మండలంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జైతాపూర్ సర్పంచ్ శ్రీలక్ష్మి రామ్‌గోపాల్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, రైతు బంధుసమితి మండల అధ్యక్షుడు పాల్దే గణపతి రెడ్డి, ఎడపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ సాయికుమార్‌రెడ్డి, ఠానాకలాన్ మాజీ ఎంపీటీసీ పాలదే శ్రీనివాస్‌రెడ్డి, ఎడపల్లి మాజీ ఎంపీటీసీ భర్త ఇస్మాయిల్, ఏఆర్‌పీ క్యాంప్ గ్రామానికి చెందిన నాయకులు జిలానీ, మాజీ ఎంపీటీసీ నాయిని బలరాంలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు.

రెంజల్(బోధన్): మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి బుధవారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాకర్షక పథకాలను అమల్లోకి తీసుకవచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. నాయకులు తాహెర్‌బిన్‌హందాన్, అంతరెడ్డి రాజరెడ్డి, సాయరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రెంజల్(బోధన్): రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పార్టీల సమావేశాలు, సభలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించే ఏ పార్టీ వారైనా నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని వివరించారు. గ్రామాల్లో మద్యం విక్రయం, అనుమతులు లేకుండా సభలు నిర్వహించడం, డబ్బు సరఫరా తదితర పనులకు పాల్పడితే వెంటనే సమీపంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులను సమాచారం అందించాలని సూచించారు. ఎంపీవో గౌస్, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ ప్రమీలారాణీ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీఫాం సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఎంఎస్‌సీ ఫారం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫాం సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎడపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పౌల్ట్రీఫాం ఏర్పాటుతో దుర్గంధం వెదజల్లుతోందని, గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా భరించలేకపోతున్నారన్నారు. వివాదాస్పద భూమిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పౌల్ట్రీఫాంపై చర్యలు చేపట్టేవరకు పోరాటం చేస్తామన్నారు. నాయకులు శ్రీధర్, సజన్, రాము, యోగి, సుదర్శన్, ప్రకాశ్, సాయి పాల్గొన్నారు.

క్రీడాకారులకు సాఫ్ట్‌బాల్ బ్యాట్స్ అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ కళాశాలలో కొనసాగుతున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల సాఫ్ట్‌బాల్ అకాడమీ క్రీడాకారులకు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి రూ. 50వేల సాఫ్ట్‌బాల్ స్లాగర్(బ్యాట్‌లు) అందజేశారు. ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో క్షత్రీయ పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్రస్థాయి పర్యట చేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి, పోస్టాఫీస్, కూరగాయల మార్కెట్‌లను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో కార్యాకలాపాల గురించి ఉపాధ్యాయులు వారికి వివరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఎడపల్లి: మండలంలోని నిజాంసాగర్ పెద్దకెనాల్ 46కాలువ తూమ్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. మృతుడి వయస్సు 38 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై నల్లటి జీన్ ప్యాంటు, పింక్ కలర్ షర్ట్ ఉందన్నారు. షర్ట్ టాగ్‌పైన సులేమాన్‌నగర్ అని రాసి ఉందని తెలిపారు. వివరాలు తెలిసిన వారు 8712659873కు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.


ఆధ్యాత్మికం..

విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి 73వ వార్షిక వినాయక విగ్రహ దాతలను సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, వినాయక మండలి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – ది ఎక్సార్సిస్ట్(ఇంగ్లీష్) - 11.25, 2.00, 7.35 ; మంత్ ఆఫ్ మధు (తెలుగు) 4.35 మామా మశ్చీంద్ర (తెలుగు) - 10.10
- స్క్రీన్-2 – మ్యాడ్(తెలుగు)-12.20, 6.40, 9.30 స్కంద (తెలుగు) - 3.10
- స్క్రీన్-3 – రూల్స్ రంజన్(తెలుగు) - 12.00, 6.40, 10.00 ; 800(తెలుగు) - 03.20
- స్క్రీన్-4 – మామా మశ్చీంద్ర (తెలుగు)- 11.40 ; జవాన్ (తెలుగు) 2.50 ; స్కంద - 6.15 ; చిన్నా (తెలుగు) 9.45

సంక్షిప్తం

పాఠశాలకు వంట పాత్రల వితరణ

బోధన్: మండలంలోని అమ్దాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు బుధవారం పట్టణ శివారులోని ఆచన్‌పల్లి ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ రూ. 20వేలు విలువ చేసే వంట పాత్రలు వితరణ చేశారు. ఎంఈవో నాగ్‌నాథ్, నోడల్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పదాధికారుల నియామకం

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక ఆధ్వర్యంలో పదాధికారుల నియామకం చేపట్టారు. బీజేపీ మండల జనరల్ సెక్రటరీగా మాన్పూర్ రంజిత్, దేవారెడ్డి, ఉపాధ్యక్షులుగా మహేందర్ గౌడ్, సంతోష్, సాయరెడ్డి, మహేశ్, గంగారెడ్డి, సెక్రెటరీలుగా కృష్ణ, కిషన్, రాజేందర్, కోశాధికారిగా భూమన్నలను నియమితులయ్యారు. నాయకులు పోతుగంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బ్లాక్ -ఏ అధ్యక్షుడిగా..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్- ఏ అధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం ఆయనకు నియామక పత్రాన్ని మాజీ మంత్రి, టీపీసీసీ కోశాధికారి సుదర్శన్ రెడ్డి అందజేశారు. నాయకులు నాగేశ్వర్‌రావ్, సాలూర మండల అధ్యక్షులు మందర్న రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్‌లపై పోలీసుల దాడి

మాక్లూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం రాత్రి బెల్ట్‌షాప్‌లపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.16వేలు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. గంగరమంద బెల్ట్‌షాప్‌లో రూ.12వేలు విలువ చేసే మద్యం బాటిళ్లు, మాదాపూర్ బెల్ట్‌షాప్‌లో రూ. 4వేలు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, నిర్వాహకులపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సులేమాన్‌నగర్‌లో గంజాయి స్వాధీనం

రుద్రూర్: మండలంలోని సులేమాన్‌నగర్, అంబం (ఆర్) గ్రామాల్లో బుధవారం ఎస్సై నీరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. సులేమాన్‌నగర్‌లో రెండు వందల గ్రాముల గంజాయి, అంబం (ఆర్)లో రూ.16వేలు విలువ గల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దివ్యాంగుడి బైక్ యాత్రకు అభినందన



వేల్పూర్: సీఎం కేసీఆర్ సర్కార్‌కు మద్దతుగా 'సారే కావాలి, కారే రావాలి' అంటూ మేడ్చల్ జిల్లా చింతలపల్లి లింగాపూర్ తండాకు చెందిన దివ్యాంగుడు మహేశ్ కొన్ని రోజుల క్రితం మోటార్ సైకిల్‌పై జన చైతన్య యాత్ర ప్రారంభించాడు. ఈ యాత్ర బుధవారం వేల్పూర్‌కు చేరుకోగా, అతనిని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మద్దతుగా ప్రజలను చైతన్య పరిచేందుకు మహేశ్ తనవంతుగా చేస్తున్న యాత్ర అభినందనీయమన్నారు.